జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

శనివారం | 1-2-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 234 పేజీలు: 4 వెల : రూ.7

# ఆ వ్యక్తి.. ఎవరు?

✳ ప్రభుత్వ ఉమెన్స్ కాలేజీ ఆవరణలో అపస్మారక స్థితిలో డిగ్రీ విద్యార్థిని
✳ ఆమె ముఖం, చేతులపై గాయాలు
✳ హుటాహుటిన రిమ్స్‌కు తోటివిద్యార్థినుల తరలింపు
✳ అచేతన స్థితిలోనే బాధితురాలు
✳ సీరియస్‌గా తీసుకున్న హెూం, వ్యవసాయ మంత్రులు
✳ ఘటనాస్థలాన్ని పరిశీలించిన కలెక్టర్, డీఎస్పీలు
✳ మెరుగైన చికిత్సకు విశాఖ తరలింపు
✳ వార్డెన్ నిర్లక్ష్యమంటూ ఆరోపణలు
✳ మరో వ్యక్తితో ఆమె వెళుతున్నట్టు సీసీకెమెరాల్లో దృశ్యాలు
✳ హత్యయత్నం కేసు నమోదు చేసిన పోలీసులు



**ఎవరా వ్యక్తి.. ఆ సమయంలో ఆమె అతడితో ఎందుకు వెళుతోంది.. వారిద్దరి మధ్య సంబంధం ఏమిటి? సీసీ కెమెరాలో కనిపించిన వ్యక్తి దాడి చేశాడా?.. ఇలా అనేక ప్రశ్నలు, అనుమానాలు అందరిలోనూ వ్యక్తమవుతున్నాయి. డిగ్రీ విద్యార్థినిపై దాడి ఘటనలో పోలీసులు సీసీ కెమెరాలు పరిశీలించగా ఆమె ఓ వ్యక్తితో వెళుతున్నట్టు కనిపించింది. దీంతో పోలీసులు ఆ వ్యక్తి కోసం గాలిస్తున్నారు. ప్రస్తుతం విద్యార్థిని మాట్లాడలేని స్థితిలో ఉంది. ఆమె నోరు మెదిపితే తప్ప ఈ కేసు మిస్టరీ వీడదు. వివరాల్లోకి వెళితే..**

**శ్రీకాకుళం క్రైం, జనవరి 31 (వార్త):** సంతకవిటి మండలం కొండగూడెం గ్రామానికి చెందిన కొరికాన లక్ష్మి.. శ్రీకాకుళం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో బీఎస్సీ ఫైనలియర్ చదువుతోంది. ప్రభుత్వ బీసీ బాలికల వసతిగృహం-3లో ఉంటోంది. ఫైనలియర్‌లో ఇంటర్న్‌షిప్‌నకు ఎంపికైంది. దీంతో కళాశాలకు వెళ్లకుండా నేరుగా ఎల్‌బీఎస్ కాలనీలోని మష్రూమ్ తయారీ కేంద్రంలో శిక్షణ తీసుకుంటూ వసతిగృహంలో ఉంటోంది. గురువారం శిక్షణ లేకపోవడంతో వసతిగృహంలోనే ఉంది. మధ్యాహ్నం సమయంలో రికార్డుల



కోసం బయటకు వెళతానని తోటి విద్యార్థినులకు చెప్పి వెళ్లింది. రాత్రయినా ఆమె వసతి గృహానికి చేరుకోలేదు. దీంతో తోటి మిత్రులు ఫోన్ చేసినా ఆమె నుంచి స్పందన లేదు. అయితే రాత్రి ఎనిమిదిన్నర గంటల సమయంలో వసతిగృహానికి సమీపాన ఓ విద్యార్థిని గాయాలతో పడి ఉన్నట్టు వచ్చిన సమాచారం మేరకు తోటివిద్యార్థులు ఆమె వద్దకు వెళ్లారు. వెంటనే వసతిగృహం వార్డెన్‌కు సమాచారం అందించి చికిత్స నిమిత్తం రిమ్స్‌కు తరలించారు. ఫిట్స్ వచ్చి పడిపోయిందని తల్లిదండ్రులకు వార్డెన్ పూర్ణ తెలియజేశారు. తమ కుమార్తెపై ఎవరో దాడి చేశారంటూ తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా, లక్ష్మి కళాశాల నుంచి వసతిగృహానికి వచ్చే మార్గంలో.. వాటర్ ట్యాంకు ఏర్పాటు చేసిన ఇరుకు సందులో ఎవరితోనే గొడవ పడి వుంటుందని, దీంతో ఆమెపై దాడి చేసి ఉంటారని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సీసీ కెమెరాలను సైతం పోలీసులు పరిశీలిస్తున్నారు. ఆమె ఓ యువకుడితో వెళుతున్నట్టు గమనించినట్టు సమాచారం. శుక్రవారం కలెక్టర్‌తో పాటు, శ్రీకాకుళం డీఎస్పీ వివేకానంద, సీఐ పైడపునాయుడు, ఎస్ఐ హరికృష్ణ సంఘటనా స్థలానికి చేరుకుని ఘటనపై ఆరా తీశారు. రిమ్స్‌లో చికిత్స పొందుతున్న లక్ష్మిని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ను పరామర్శించారు. ఆమెకు మెరుగైన వైద్యం కోసం విశాఖపట్నంలోని మెడికవర్‌కు తరలించారు.వసతి గృహంలో విద్యార్థులకు సరైన రక్షణ లేకపోవడంపై కలెక్టర్ వార్డెన్‌పై మండిపడ్డారు.



## నిందితుడిని అరెస్టు చేయండి: మంత్రి అచ్చెన్న

డిగ్రీ విద్యార్థినిపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలని పోలీసులను మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు. విషయం తెలిసిన వెంటనే ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి, డీఎస్పీ వివేకానందతో మంత్రి ఫోన్లో మాట్లాడారు. బాధితురాలిని కలిసి వివరాలు తెలుసుకుని తనకు నివేదిక అందించాలని బీసీ సంక్షేమ శాఖ అధికారిణిని ఆదేశించారు. హెూంశాఖమంత్రి అనిత స్పందించి పోలీసులకు తగు ఆదేశాలు జారీ చేశారు. దీనిపై వన్ టౌన్ సీఐ పైడపు నాయుడు వద్ద ప్రస్తావించగా హత్యయత్నం కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## కఠినంగా శిక్షించండి:కృష్ణదాస్

కూటమి ప్రభుత్వంలో అత్యాచారాలు, అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయంటూ వైఎస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షులు, మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్, విశాఖ ఎంఎల్సీ వరుదు కళ్యాణి ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీకాకుళం నగరంలో మహిళా కళాశాల చదువుతున్న డిగ్రీ విద్యార్థినిపై దాడి జరిగిందన్న సమాచారం తెలియడంతో వారు బాలికను ఆమె కుటుంబ సభ్యులను విశాఖలో మెడికవర్ ఆసుపత్రిలో పరామర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో దిశ చట్టం రక్షణగా ఉండేదని, ఫోన్ చేస్తే పోలీసులు రక్షణగా ఉండేవారని గుర్తు చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో అధ్వాన్న పరిస్థితి ఏర్పడిందని దుయ్యబట్టారు. ఘటనపై సమగ్ర దర్యాప్తు చేయాలని, తప్పు చేసిన వాళ్లను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాలిక కుటుంబ సభ్యులకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని కృష్ణ దాస్ పేర్కొన్నారు.



# రథసప్తమి వేడుకలకు సిద్ధం

✳ 2న సూర్య నమస్కారాలు, శోభాయాత్ర ✳ జిల్లాలో హెలికాప్టర్ టూరిజం
✳ రాష్ట్ర స్థాయిలో పలు క్రీడా పోటీలు ✳ జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్




**శ్రీకాకుళం, జనవరి 31(వార్త):**అరసవల్లి రథసప్తమి వేడుకలకు చురుగ్గా ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మూడు రోజుల పాటు జరిగే ఈ వేడుకలు ఆదివారం ఉదయం సామూహిక సూర్య నమస్కారాలతో ప్రారంభమవుతాయని అన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి వేడుకలను విజయవంతం చేయాలని ఆదేశించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. 2వ తేదీ ఉదయం 80 అడుగుల రోడ్డులో సుమారు మూడు వేల మందితో సామూహిక సూర్య నమస్కారాలు నిర్వహిస్తామని, వేడుకల ప్రారంభం రోజు శోభాయాత్ర ఉంటుందన్నారు. రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలతో పాటు గ్రామీణ క్రీడలైన కర్రసాము, సంగిడీలు, ధాన్యం గోనెలు ఎత్తడం, వెయిట్ లిఫ్టింగ్ వంటి పోటీలు నిర్వహిస్తారని, సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా కోలాటం, తప్పెగుళ్లు, చెంచు భాగోతం, చెక్కభజన, తుర్పు భాగవతం, తాలీ ఖానా, నాద స్వరం, డప్పు వాయిద్యం, గిరిజనుల ధింసా నృత్యం, నేలవేషాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయంటూ వాటి ఏర్పాట్లపై చర్చించారు. తొలిసారి జిల్లాలో హెలికాప్టర్ టూరిజం నిర్వహణకు సంబంధించి పలు సూచనలు చేశారు. సంగీత విద్వాంసుడు గణపతి శర్మ, నీరజా సుబ్రమణ్యం, శ్రీకాంత్ బృందాలతో డ్యాన్సులు, సంప్రదాయ నృత్యాలు, గాయని మంగ్లీతో ఆర్కెస్ట్రాపై సమీక్షించారు.

## రూట్‌మ్యాప్ పోస్టర్ విడుదల

సూర్యనారాయణ స్వామివారి రథసప్తమి వేడుకలు ఈనెల 2,3,4 తేదీలలో రాష్ట్ర పండుగ జరుగునున్న నేపథ్యంలో జిల్లా పోలీస్ యంత్రాంగం సన్నద్ధమైంది. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏఎస్పీ రమణ, డీఎస్పీ సీహెచ్ వివేకానంద మీడియా సమావేశంలో మాట్లాడారు. రూ.300, రూ.500లు , డోనర్, క్షీరాభిషేకం టికెట్లు ఉన్నవారు వారికి కేటాయించిన స్లాట్లు సమయాన్ని బట్టి దర్శనానికి రావాలన్నారు. శ్రీకాకుళం పట్టణానికి సింహద్వారం, కొత్త రోడ్డు, పెద్దపాడు కూడళ్ల నుంచి ప్రవేశ మార్గాలు ద్వార దర్శనం నిమిత్తం ప్రవేశానికి అనుమతి కల్పించామని, పలు ప్రాంతాల్లో ఎగ్జిట్ అయ్యే మార్గాన్ని నిర్దేశించామని తెలిపారు. జిల్లా పోలీసు యంత్రాంగానికి భక్తులు సహకరించాలని కోరారు. అనంతరం రథసప్తమి వేడుకలకు సంబంధించి ప్రవేశ, ఎగ్జిట్ మార్గాలు, వాహనాలు పార్కింగ్ స్థలాలు, ట్రాఫిక్ మళ్లింపు చర్యలపై రూట్‌మ్యాప్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.

## 100 మందికి వైద్య పరీక్షలు

**మందస, జనవరి 31(వార్త):** మందస మండలంలోని బిన్నలమదనాపురం గ్రామంలో గాయత్రి ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ కొర్ల కన్నారావు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. రాగోలుకు చెందిన జెమ్స్ హాస్పిటల్ సౌజన్యంతో జరిగిన ఈ మెడికల్ క్యాంపులో 100 మందికి వైద్య పరీక్షలు చేశారు. జేమ్స్ ఆసుపత్రికి చెందిన డాక్టర్స్ జెస్సీ, జగదీష్ వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో పీఆర్వో రాపాక తిరుపతిరావు, ట్రస్టు సభ్యులు కొంచాడ సురేష్ కుమార్, మార్పు వెంకటేశం, సీపాన కరుణాకర్, ఎం.మధుబాబు, జయరాం, కారి ఈశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.



# వీధి బాలలకు కొత్త ఉదయం

**-జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్.సన్యాసినాయుడు**

**శ్రీకాకుళం, జనవరి 31(వార్త):** వీధి బాలల రక్షణ, సంక్షేమం కోసం మహిళా శిశు సంక్షేమ శాఖ తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలనిస్తున్నాయని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్ సన్యాసినాయుడు పేర్కొన్నారు. జిల్లా పరిషత్ వద్ద ఉన్న వీధి బాలల సదనాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న సుమారు 72 మంది బాలలతో మాట్లాడుతూ మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలంటే క్రమశిక్షణకు తోడు నాణ్యమైన విద్య దోహదపడతాయని చెప్పారు. భిక్షాటన, మాదక ద్రవ్యాల దుర్వినియోగం వంటి కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలంటే ఏమిటో స్పష్టంగా తెలుసుకొని ఉండాలని అన్నారు. చట్టాల పట్ల చిన్న వయసులోనే ప్రాథమిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. వీధి బాలల సదనంలోని పరిసరాలు, ఆహారం, వైద్య సదుపాయాలను ఈ సందర్భంగా ఆయన పరిశీలించారు. ఐసిడిఎస్ పీడీ బి.శాంతిశ్రీ మాట్లాడుతూ 1098 ద్వారా వివిధ సందర్భాల్లో




నిర్వహించిన దాడుల్లో గుర్తించిన అనాథలైన బాలలను ఈ బాల సదన్ లు పరిపూర్ణమైన వ్యక్తులుగా తీర్చిదిద్దుతున్నాయని అభినందించారు. బాలలు నిర్దేశించుకున్న లక్ష్యాలకు అనుగుణంగా తగిన శిక్షణ, సహాయ సహకారాలను అందిస్తున్నామని వివరించారు. ఐసిపిఎస్ అధికారి రమణ, డి సీతా రాములు, సమగ్ర శిక్ష సిబ్బంది పాల్గొన్నారు.



## సిరిపురం, భోగాపురంల్లో పశు వైద్య శిబిరాలు

మందస, జనవరి 31(వార్త): సిరిపురం, భోగాపురంల్లో శుక్రవారం పశు వైద్యాధికారులు డాక్టర్ దువ్వాడ శ్రీకాంత్, డాక్టర్ కిల్లి ఉమాభారతి ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరాలను నిర్వహించారు. పాడి రైతులకు పశు పోషణలో తీసుకోవాల్సిన మేలైన యాజమాన్య పద్ధతులను వివరించారు. పశువులకు చికిత్స చేసి, మందులు అందించారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది ధనుంజయరావు, బాలకృష్ణ, శ్రీను, సంతోషి, హరికృష్ణ, కళ్యాణ్, నేతాజీ, లక్ష్మి, పార్వతి, రాజ్యలక్ష్మి, ఉమ, మురళి, ఇంతియాజ్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# సత్యసాయి శాశ్వత నైపుణ్యాభివృద్ధి కేంద్రం ప్రారంభం

**శ్రీకాకుళం, జనవరి 31(వార్త):** శ్రీకాకుళంలోని శ్రీ సత్యసాయి సేవా సమితి బ్యాంకర్స్ కాలనీలో నూతన శాశ్వత నైపుణ్యాభివృద్ధి కేంద్రాన్ని సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ రత్నాకర్ శుక్రవారం ప్రారంభించారు. హిమవాహ్ని రత్నాకర్ శిక్షణార్థుల కోసం నూతన వసతిగృహాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ శ్రీకాకుళం ప్రాంతం భగవాన్ శ్రీ సత్య సాయిబాబా వద్దకు వేలాది మంది భక్తులను తీసుకు వచ్చిన ఘట్టాలను గుర్తు చేసుకున్నారు. భక్తులు చేసిన సేవా కార్యక్రమాలను కొనియాడుతూ, భగవంతుని ఆశయాన్ని ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ నైపుణ్యాభివృద్ధి కేంద్రం ప్రారంభించడం ద్వారా సమాజానికి ఉపయోగకరమైన మార్గదర్శక సేవలను అందించడానికి సత్యసాయి సేవా సంస్థ కట్టుబడి ఉన్నాయన్నారు. కార్యక్రమంలో సాయికుమార్, మాలతి, కోటేశ్వరరావు, ఆర్.లక్ష్మణరావు, సురేంద్ర,



శ్యాంప్రసాద్, కృష్ణ కుమార్, కె.నాగప్రసాద్, అమ్మాజీ, సూర రామచంద్ర రావు, బోయిన నరసింహమూర్తి, కన్వీనర్ ప్రసాద రావు, సేవాదళ్, అశేష భక్తులు పాల్గొన్నారు.

## కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన కళావతి



**భామిని, జనవరి 31(వార్త):** సతివాడకు చెందిన వైసీపీ కార్యకర్త బల్లు లఖ్నో ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న పాలకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి శుక్రవారం ఆయన ఇంటికి వెళ్లి నివాళులర్పించారు. ఆయన కుటుంబసభ్యులుకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వీరితో పాటు వైస్ ఎంపీపీ బి.ధర్మారావు, జడ్పీటీసీ ప్రతినిధి బి.ప్రసాదరావు, వైసీపీ నాయకులు కె.చంద్రశేఖర్, పగడాలమ్మ, అప్పన్న ఉన్నారు.

## హెవీ వెహికల్ డ్రైవింగ్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం



**శ్రీకాకుళం, జనవరి 31(వార్త):** ఆర్టీసీ ఆధ్వర్యంలో హెవీ వెహికల్ డ్రైవింగ్ శిక్షణకు 19వ బ్యాచ్‌ను జిల్లా ప్రజా రవాణా అధికారి ఆకాశపు విజయకుమార్ శుక్రవారం ప్రారంభించారు. ఈ బ్యాచ్‌కు ఆసక్తి కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నామని ఆయన తెలిపారు. లైట్ వెహికల్ లైసెన్స్ ఒక సంవత్సరం అనుభవం కలిగి 21 ఏళ్లు నిండిన వారు ఈ శిక్షణకు అర్హులు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఫీజు, ఇతర వివరాలకు 8074640792,7382923293 నంబర్స్‌ను సంప్రదించాలన్నారు.

# ప్రజల మనసులను గెలిచిన ఎంపీడీవో సూర్యనారాయణ






**మందస, జనవరి 31(వార్త):** మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పైల సూర్యనారాయణరెడ్డి ప్రజల మనసులలో సుస్థిర స్థానం పొందారని పలువురు వక్తలు అన్నారు. మందస ఎంపీడీఓ పనిచేసి, ఉద్యోగ విరమణ చేసిన పైల సూర్యనారాయణరెడ్డి కు మందసలో ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ విరమణ ప్రతి ఉద్యోగికి ఏదో ఒక రోజు తప్పదని, కొందరు ఉద్యోగులు పదవి నుండి విశ్రాంతి తీసుకున్నా, ప్రజల మనసుల్లో మాత్రం పదిలంగా ఉంటారన్నారు. తమ సర్వీస్ కాలంలో ప్రజలకు చేసిన సేవలే ఇందుకు కారణమని, ప్రజల మనసుల్లో చోటు సంపాదించడం అందరికీ సాధ్యం కాదన్నారు. అలాంటి వారిని నేటి కాలంలో వేళ్ళపై లెక్కపెట్టవచ్చని, అటువంటి వారిలో ఒకరే పైల సూర్యనారాయణ రెడ్డి ని కొనియాడారు. మంచి అధికారిగా ఎంతో గుర్తింపు ఉన్న ఈయన అనేకమార్లు ఉత్తమ ఎంపీడీవోగా అవార్డులు, రివార్డులు అందుకున్నారని, పనిచేసిన అన్ని మండలాలలో సైతం తన విధులను సక్రమంగా నిర్వహించి అటు ప్రజల నుండి, ఇటు అధికారుల నుండి మన్ననలు పొంది తన మార్క్ పరిపాలన తో ప్రజలకు దగ్గరయ్యారన్నారు. తన సర్వీస్ మొత్తం ప్రజాసేవలో విజయవంతంగా పూర్తి చేయగలిగారన్నారు. ఈ సందర్భంగా పైల సూర్యనారాయణ రెడ్డి, ఆయన సతీమణి పైల రజినిలకు ఘనంగా సత్కరించారు. ఎంపీడీఓ రమేష్ నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విజయనగరం డిప్యూటీ సీఈఓ వెంకట్ రామన్ సోదరుడు పైల తాతారెడ్డి, కుమార్తె డాక్టర్ హర్షిత రెడ్డి, కుమారుడు హర్షవర్ధన్ రెడ్డి, ఎస్టీఓ బి.కళ్యాణ్ చక్రవర్తి, ఏపీడీ శ్రీనివాస్ రెడ్డి, కవిటి, కంచిలి, రణస్థలం, కోటబొమ్మాళి ఎంపీడీఓలు శ్రీనివాస్ రెడ్డి, వాయలపల్లి తిరుమలరావు, ఈశ్వరరావు, పణింద్ర కుమార్, మందస తహసీల్దార్ హేమలత, వ్యవసాయాధికారి నాగరాజు, మందస మండల పరిషత్ పరిపాలనాధికారి బి. బుషేశ్వర రావు, పంచాయతీ రాజ్ డీఈఈ రవి, దేవేంద్ర వర్మ, లండ శ్రీనివాస రావు, ఆయన పనిచేసిన అన్ని మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, మందస మండల పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది, అభిమానులు పాల్గొన్నారు.

## జంగిల్ క్లియరెన్స్ పనులు



**భామిని, జనవరి 31(వార్త):** భామిని, బత్తిలి ఫీడర్లు పరిధిలో ఉన్న విద్యుత్ లైన్లకు సంబంధించి జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టినట్లు శుక్రవారం భామిని ట్రాన్స్కో ఏఈ శ్రీనివాసరావు తెలిపారు. విద్యుత్ సరఫరాకు ఆటంకం కలిగించే చెట్లును, కొమ్మలను, తుప్పలను తొలగించామని చెప్పారు. ఈ కారణంతో శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిందన్నారు.

## నులకజోడులో రైతులకు పైపుల అందజేత

**భామిని, జనవరి 31(వార్త):** నులకజోడు గ్రామంలో కూటమి నాయుకులు, టీడీపి మండల ప్రధాన కార్యదర్శి మేడిబోయిన జగదీశ్వరరావు, జనసేన పార్టీ మండల కన్వీనర్ కిరణ్‌కుమార్, మండల టిడిపి నాయకులు భూపతి ఆనంద రావు, ప్రభాకర్ తదితరులు రైతులకు పైపులు శుక్రవారం అందించారు. మండల ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్రావు మాట్లాడుతూ.. అన్నదాతలను కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు.



# ప్రజా సేవకు చిరునామా అప్పారావునాయుడు



**శ్రీకాకుళం, జనవరి 31(వార్త):** ప్రజా సేవకు చిరునామాగా స్వర్గీయ గొలివె అప్పారావు నాయుడు చేసిన సేవలు నిలుస్తాయని ప్రముఖ వైద్యులు గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ నిపుణులు డాక్టర్ గొండు గంగాధర్ పేర్కొన్నారు. స్వర్గీయ గొలివే అప్పారావు నాయుడు నాలుగవ వర్ధంతి సందర్భంగా శుక్రవారం రెడ్ క్రాస్ కేంద్రంలో ఏర్పాటుచేసిన రక్తదాన కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. రక్తదానం నిర్వహించడం సమాజంలో చైతన్యం కలిగించే అంశమని, ఇటువంటి సమాజ హితమైన కార్యక్రమాలు చేసేందుకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రక్తదానం చేసిన యువతను అభినందించారు. అప్పారావునాయుడు తనయుడు, శ్రీకాకుళం సిటిజన్ ఫోరం కార్యదర్శి జివిఎల్ నర్సునాయుడు మాట్లాడుతూ రక్తదాతలకు కృతజ్ఞతలు తెలిపారు. రెడ్ క్రాస్ ఛైర్మన్ పి జగన్ మోహన్ రావు మాట్లాడుతూ నర్సు నాయుడు తన తండ్రి చేసిన సేవలకు గుర్తుగా ప్రతి ఏటా రక్తదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తుంటారని అందులో భాగంగా ఈ ఏడాది కూడా నాలుగవ వర్ధంతి సందర్భంగా రక్తదానం నిర్వహించారని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఇటువంటి కార్యక్రమాలలో రక్తదానం చేయడం ప్రాణదానంతో సమానమని పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ గొండు గంగాధర్‌కు రెడ్ క్రాస్ వారు శాలువాతో సత్కరించి మెమొంటోను అందజేశారు. కార్యక్రమంలో ప్రముఖ విద్యావేత్త విశ్రాంత జిల్లా విద్యాశాఖ అధికారి బలివాడ మల్లేశ్వరరావు, లైన్స్ క్లబ్ సీనియర్ ఆఫీసర్ నటుకుల మోహన్, డాక్టర్ నిక్కు అప్పన్న, లుకలాపు గోవిందు, రెడ్ క్రాస్ సభ్యులు పెంకి చైతన్యకుమార్, కే సత్యనారాయణ, జి రమణ, రక్తదానం చేసిన యువత, రెడ్ క్రాస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ

వార్త

తెలుగు దిన పత్రిక

శ్రీకాకుళం

## ఉన్నత లక్ష్యాలు అలవర్చుకోవాలి

**ఇచ్ఛాపురం, జనవరి 31(వార్త):** విద్యార్థి దశ నుండే ఉన్నత లక్ష్యాలను అలవర్చుకోవాలని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వారధి శంకర్రావు అన్నారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విద్యార్థిని పి. బిందు రెడ్డి జ్ఞాపిక అందుకోవడం పట్ల అభినందించారు. కార్యక్రమంలో సుధాకర్, బాపూజీ, యుగంధర్, ప్రసాదరావు ,కరుణాకర్, జగదీష్, రజనీకుమారి తదితరులు పాల్గొన్నారు.






## ఇసుక అక్రమ రవాణా పై దృష్టి సారించండి

**ఇచ్ఛాపురం, జనవరి 31(వార్త):** ఇచ్ఛాపురం పట్టణానికి సమీపంలోగల బహుదా నదిలో యదెచ్చగా ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయని సీడప్ మాజీ చైర్మన్ సాడి శ్యాం ప్రసాద్ రెడ్డి అన్నారు.దురదృష్టం ఏమంటే వంతెనకు సమీపంలో కూడా పెద్ద పెద్ద గోతులు త్రవ్వి ఇసుక కుప్పలుగా పోసి రవాణా జరుగుతుందని,ఇటువంటి అడ్డుగోలు ఇసుక రవాణా ఆపాల్సిన అధికారులు అటువైపు చూడటం లేదా అధికారపార్టీ నాయకుల ఆదేశాల మేరకు ఇసుక రవాణా గురించి తెలిసినా పట్టించుకోవటం లేదా? అని ప్రశ్నించారు. ఇందులో ఎవరి ప్రమేయం ఎంత? ప్రజలు ఆలోచించాలని అన్నారు. బాహుదా వంతెన పై తేది 2023 నవంబర్ లో ఆంధ్రా యూనివర్సిటీ చేపట్టిన స్ట్రక్చరల్ స్టేబిలిటీ రిపోర్ట్ ప్రకారం వంతెన స్ట్రక్చరల్ ఇంటిగ్రీటి బాగోలేదని, ఒక సంవత్సరం వరకు సర్టిఫికెట్ వాలిడిటీ ఇచ్చారని అన్నారు.పైన పేర్కొన్న వంతెనకు అత్యంత దగ్గరగా ఇసుక త్రవ్వితే దాని ప్రభావం వంతెన పై కూడా పడుతుందని, దయచేసి సంబంధిత అధికారులు ఇసుక అక్రమ త్రవ్వకాలను అరికట్టాలని కోరారు.

## డిగ్రీ విద్యార్థినికి న్యాయం చేయాలి



**ఇచ్ఛాపురం, జనవరి 31(వార్త):** శ్రీకాకుళం ఉమెన్స్ డిగ్రీ కళాశాలలో విద్యార్థినిపై జరిగిన దాడిని వైఎస్ఆర్సిపి శ్రీకాకుళం జిల్లా మహిళా అధ్యక్షురాలు, ఇచ్చాపురం మున్సిపల్ వైస్ చైర్పర్సన్ ఉలాల భారతీ దివ్య తీవ్రంగా ఖండించారు.మహిళలపై జరుగుతున్నటువంటి లైంగిక దాడులు చాలా బాధాకరమని, నాడు నిర్భయ, దిశా మొన్న కోల్కతా ట్రైనీ డాక్టర్ ఉదంతాలు మరువకముందే. ప్రశాంతతకు నిలయమైన మన జిల్లాలో ఒక మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినిపై దాడి జరగడం కలిచివేస్తుందని అన్నారు. గత మూడు నెలల క్రితం జిల్లాలోని ఇద్దరు విద్యార్థినులు అత్యాచారానికి గురికావడం మరవకముందే ఇప్పుడు ఇలా జరిగిందని, దీనికి కూటమి ప్రభుత్వం బాధ్యత వహించి, నిందితులను కఠినంగా శిక్షించాలని, బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని,, బాధితురాలికి వైద్య పరంగా ఉన్నత చికిత్స అందించాలని డిమాండ్ చేశారు.

## నంది పురస్కారానికి ఇద్దరి ఎంపిక



**ఇచ్ఛాపురం, జనవరి 31(వార్త):** స్వామి వివేకానంద ఇండియన్ ఐకాన్ పురస్కా రానికి రంగాల జానకిరామ్ రెడ్డి పరపటి లింగ మూర్తి రెడ్డి ఎంపికయ్యారు. తెలుగు సాహితీ మరియు కళా రంగం లో విశిష్ట సేవలు అందించినందుకు గాను కాళోజి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ మరియు తెలుగు వెలుగు సాహితీ వేదికజాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు- 2025 సందర్భంగా రంగాల జానకిరామ్ రెడ్డి , పరపటి లింగ మూర్తి రెడ్డి లను తెలుగు సాహిత్య వేత్త లుగా మరియు జానపద సంగీత కళా రంగంలో విశిష్టమైన కృషి చేసినందుకు గాను స్వామి వివేకానంద ఇండియన్ ఐకాన్ పురస్కారానికిఎంపిక చేసినట్లు తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ జాతీయ చైర్మన్ పోలోజు రాజ్ కుమార్ ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు మండలి లక్ష్మణ బాబు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యూత్ అధ్యక్షులు అద్దంకి నాగరాజు కాళోజి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ జాతీయ సమన్వయకర్త వేములవాడ రాధికఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు వెలుగు జాతీయ పురస్కారాల ప్రధానోత్సవం ఆదివారం తుమ్మనపల్లి కళాక్షేత్రం విజయవాడలో జరిగే కార్యక్రమంలో ముఖ్య అతిథులు శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ . యలమంచిలి సుజనా చౌదరి. బోండఉమామహేశ్వరరావు. గద్దె రామ్మోహన్ రావు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ చేతుల మీదుగా జాతీయ పురస్కారాన్ని అందజేయనున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

## ఎస్ఐతో తెలుగుదేశం నాయకుల భేటీ

**ఇచ్ఛాపురం, జనవరి 31(వార్త):** స్థానిక టౌన్ ఎస్ ఐ ఎం. ముకుంద రావు ను తెలుగుదేశం నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.17 వ వార్డు ఇంచార్జి జన్నెల సంతోష్ యాదవ్, ముస్లిం మైనారిటీ నాయకులు ఎం డి జిలాని లు మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. పట్టణంలో శాంతి భద్రతల స్థాపనకు కృషి చేయాలని, ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించాలని కోరారు.



# మడ్డువలసలో అక్రమ వేటపై ఎస్పీకి ఫిర్యాదు

**-ఫిషరీస్ ఎఫ్డీఓ ప్రసాద్**



**వంగర, జనవరి 31(వార్త):** మడ్డువలస డ్యాంలో అక్రమంగా చేపలు వేటాడుతున్న వారిపై ఎస్పీకి ఫిర్యాదు చేస్తామని ఫిషరీస్ ఎఫ్డీఓ ప్రసాద్ తెలిపారు. శుక్రవారం ఆయన మగ్గూరు, వంగర వద్ద చేపల డ్యాంను పరిశీలించారు. డ్యాం ఒడ్డున ఉన్నటువంటి బోట్లను ఒడ్డు పై కి తీసుకు రావాలని కోరినప్పుడు, బయట జిల్లాల నుంచి వచ్చిన వారు డ్యాంలో ఎవరినీ దిగకుండా చూడాలని ఎఫ్ డి ఓ పై మహిళల తో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మేము వారందరినీ డ్యాంలో దిగనీయకుండ చేస్తే తప్ప తాము డ్యాంలో చేపలు వేటలు కు తగ్గేది లేదన్నఆయన పై విరుచుకు పడటంతో, గ్రామ వార్డు సచివాలయాల ముగ్గురు ఫిషరీస్ అసిటెంట్లకు ఎవరైనా డ్యాం లో చేపలు వేటలు చేస్తే వెంటనే తెలపాలని వారికి ఆదేశిస్తూ వెను దిరిగారు. అనంతరం ఆయన విలేఖర్ల తో మాట్లాడుతూ ఫిషరీస్ డిడి దృష్టికి తీసుకు వెళ్లి ఎస్పీకి ఫిర్యాదు చేయటం జరుగుతుందనీ వెల్లడించారు.

# అరసాడ హై స్కూల్ను జిల్లాలో ముందంజలో ఉంచాలి



**వంగర, జనవరి 31(వార్త):** రానున్న మార్చి నెలలో జరిగే పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు శత శాతం ఉత్తీర్ణత సాధించడంతో పాటు మంచి ప్రతిభ కనబరిచి జిల్లాలో ముందంజలో ఉంచడానికి విద్యార్థులు కష్టపడి చదవాలని, చదివించేటటట్లు తల్లి తండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసు కోవాలని అరసాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఖండాపు జగదీశ్వరి విద్యార్థులను కోరారు. శుక్రవారం పదో తరగతి విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు ఆ పాఠశాల్లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉన్నత శిఖరాలకు అధిరోహించడానికి పదో తరగతి పరీక్షలు భవిష్యత్తుకు దిక్సూచి వంటవని స్పష్టం చేశారు. మార్చి 17 నుంచి ప్రారంభ కానున్న ఈ పరీక్షల కోసం విద్యార్థులు కఠోర శ్రమతో కష్టపడి చదివి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చి సమాజానికి సేవ చేసే విధంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

మరో 45 రోజుల్లో జరగనున్న ఈ పరీక్షల కోసం ప్రభుత్వం రూపొందించిన ప్రణాళికతో మంచి అనుభవం గల ఉపాధ్యాయులు విద్యార్థుల అభ్యున్నతికి చక్కటి టైం టేబుల్ ఏర్పాటు చేశారని వివరించారు.మంచి ఆహార నియమాలతో ఇంటి వద్ద క్రమశిక్షణతో విద్యార్థులు చదివే విధంగా తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్ఎం జగదీశ్వరి సూచించారు.

ఈ సమావేశంలో ఉపాధ్యాయులు తల్లిదండ్రులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తల్లిదండ్రుల విద్యార్థులు సిఆర్ఎంటి ఎం. గణపతి పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పదు

**సంతబొమ్మాళి, జనవరి 31(వార్త):** ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ అనేది తప్పక ఉంటుందని అమరావతి సర్వే సెటిల్స్, భూ రికార్డుల శాఖ అదనపు సంచాలకులు రోణంకి గోవిందరావు అన్నారు. శుక్రవారం సీతానగరం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా ఉద్యోగ విరమణ పొందిన బొడ్డేపల్లి పాపారావు ఉద్యోగ విరమణ ఆత్మీయ సత్కార వేడుకకు ఆయన ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పదవి విరమణ షష్టిపూర్తి మహోత్సవం అనిర్వచనీయమైన ఈ దంపతుల శేష జీవితం నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో అనునిత్యం ఆనందంగా సాగాలని పాపారావుకు శుభాకాంక్షలు తెలిపారు . పాపారావు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ( హెచ్ ఎమ్ ) ఉద్యోగ విరమణ చెందడం విద్యార్థులకు గ్రామానికి తీరనిలోటు అని తెలుపుతూ ప్రతి ఉద్యోగికి విరమణ తప్పదని అన్నారు. పాపారావు దంపుతులకు శాలువాతో కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయ వృత్తి కొనసాగించిన ప్రతి ఒక్కరు విద్యార్థులు గుండెల్లో చిరకాలం నిలిచే విధంగా విద్య బోధనలు చేసి వారి గుండెల్లో నిలవాలని ఆయన కోరారు. ప్రతీ ఉపాధ్యాయులు విద్యార్థుల ఎదుగుద కు పోరాడితే విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు కూడా ఉపాధ్యాయిని చిరకాలం గుర్తుంచుకుంటారని అన్నారు. ఉపాధ్యాయ సిబ్బంది పలువురు మాట్లాడుతూ పాపారావు అందించిన సేవలు మరో లేనివని తెలిపారు. ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైనదని పాపారావు బాధ్యతగా సేవలందించారన్నారు. సన్మాన గ్రహీత హాజరైన ఉపాధ్యాయులకు జ్ఞాపిక అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ చిన్నవాడు, ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళా ఉపాధ్యాయినులకు కనీస సౌకర్యాలు కల్పించాలి

**-స్కూల్ టీచర్స్ అసోసియేషన్ (ఏపీ ఎస్టీఏ)**

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని చందనరావు.**

**పలాస, జనవరి 31(వార్త):** ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయినులకు కనీస సౌకర్యాలు కల్పించాలని ఆంధ్రప్రదేశ్ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ (ఏపీ ఎస్టీఏ) రాష్ట్ర ప్రధానకార్యదర్శి తమ్మినేని చందనరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం జిల్లా పర్యటనలో భాగంగా పలాస మండలంలోని కొన్ని పాఠశాలను సందర్శించారు.ఈ క్రమంలో చిన్నబడాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన యుడైస్ ప్లస్ 2023-2024 నివేదిక ప్రకారం గతంలో పోలిస్తే ఉపాధ్యాయినుల సంఖ్య 53 శాతానికి పెరిగింది, కానీ వారు పని చేస్తున్న చోట కనీస సౌకర్యాలు లేకపోవడంతో తరచు అనారోగ్యానికి గురి కావడం జరుగుతుంద న్నారు. ఉపాధ్యాయులనుల అభ్యున్నతికి ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. పని చేసే ప్రతి పాఠశాలలో సమస్యలను తెలుసుకోవటానికి "షీ" బాక్సులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి ఉన్నత పాఠశాలలో మహిళలకు మరుగుదొడ్ల సౌకర్యంతో కూడిన ప్రత్యేక స్టాఫ్ రూం,వాస్ రూం లు ఏర్పాటు చేయాలన్నారు.



అదే విధంగా దశాబ్దాల క్రితం నిర్మించిన మండల విద్యా వనరుల కేంద్రాల (ఎం ఆర్ సి) భవనాలు దాదాపు శిథిలావస్థకు చేరుకున్నాయని, మీటింగులకు హాజరయ్యే మహిళా ఉపాధ్యాయినులను దృష్టిలో ఉంచుకుని సౌకర్యాలతో కూడిన విశాలమైన మండలం విద్యా వనరుల కేంద్రాల(ఎం ఆర్ సి) భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ కార్యాలయంలో కూడా సరిఅయిన సౌకర్యాలు లేకపోవడంతో సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారని, వారికి కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు నెమలి పురి విష్ణు మూర్తి పాల్గొన్నారు.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో ఓటర్ నమోదు

**ఇచ్ఛాపురం, జనవరి 31(వార్త):** స్థానిక రత్తకన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఎన్ ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఓటర్ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ప్రాజెక్టు ఆఫీసర్ పాండవ సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో 52 మంది డిగ్రీ విద్యార్థులు ఓటు నమోదు చేసుకున్నారు .ఓటర్ నమోదు ఫారం ఆరు పత్రాలను తహసిల్దార్ ఎన్ వెంకటరావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రోబీన్ కుమార్ పాడి, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, దుర్యోధన, శివకుమార్ ,నాగేశ్వరరావు, రాధా, సీతమ్మ ,త్రిపాటి ,బృందావనం తదితరులు పాల్గొన్నారు.



# నౌపడలో ఇళ్ల స్థల కేటాయింపులు రద్దు

**- సచివాలయ సిబ్బందికి ఆర్డీవో ఆదేశాలు**

**సంతబొమ్మాళి, జనవరి 31(వార్త):** నౌపడ వైయస్సార్ కాలనీలో ఐదుగురికి కేటాయించిన ఇల్లు స్థలాల పొజిషన్ రద్దు చేసినట్లు టెక్కలి ఆర్డిఓ కృష్ణమూర్తి తెలిపారు. ఈనెల 20వ తేదీన స్పందనలో గ్రామానికి చెందిన అనపాన. నగేష్ డ్రైనేజీ సమస్యపై ఫిర్యాదు చేయడంతో స్పందించిన ఆర్డిఓ శుక్రవారం పరిశీలించారు. సాంఘిక సంక్షేమ నివాసానికి సంబంధించిన స్థలమని, దానికి తోడు తప్పుడు సర్వే నెంబర్ తో ఇల్లు స్థలాలకు సంబంధించి పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వడం వల్ల రద్దు చేసినట్లు తెలిపారు. ఆ స్థలం మొత్తం చదును చేసి ఇది ప్రభుత్వ భూమి అని బోర్డు ఏర్పాటు చేయాలని రెవెన్యూ, పంచాయతీ సిబ్బందికి ఆర్డిఓ ఆదేశించారు. లచ్చయ్య ఒడ్డు చెరువును రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆక్రమించుకుని రోడ్డు



వేశారని అదే సమయంలో ఆర్డీవో దృష్టికి తేవడంతో లచ్చయ్య ఒడ్డు చెరువు ఆక్రమణపై సర్వే చేసి ఆక్రమణలు వెంటనే తొలగించాలని రెవెన్యూ సిబ్బందికి ఆదేశించారు. ఆర్డీవోతో పాటు ఆర్ఐ ప్రసన్న, వీఆర్వో మంగులు, గ్రామ సర్వేయర్ శివాజీ ఉన్నారు.

# వాట్సాప్ గవర్నెన్సును సద్వినియోగం చేసుకోవాలి



**ఇచ్ఛాపురం, జనవరి 31(వార్త):** దేశంలోనే తొలిసారి ఆంధ్రప్రదేశ్లో వాట్సాప్ గవర్నన్స్ అనేది మొదలైందని, మంత్రి నారా లోకేష్ గురువారం వాట్సప్ గవర్నన్స్ ప్రారంభించారనీ, అందులో భాగంగా తొలి విడతలో 161 సేవలు ఉన్నాయని, వాటిలో దేవాదాయ,విద్యుత్,ఆర్టీసీ, రెవిన్యూ,అన్న క్యాంటీన్,సీఎంఆర్ ఎఫ్,మున్సిపల్ శాఖలు,ఎన్టీఆర్ వైద్య సేవ ప్రజలు వినియోగించుకోవచ్చని ఇచ్ఛాపురం ఐటిడిపి మండల అధ్యక్షుడు నరేంద్ర రెడ్డి తెలియజేశారు.రెండో విడతలో భాగంగా మరో 360 సేవలు అందుబాటులోకి వస్తాయని తెలియజేశారు.వాట్సాప్ అనేది ఈ కాలంలో ప్రతి ఒక్కరు ఉపయోగిస్తున్నారని ప్రభుత్వం కేటాయించిన వాట్సాప్ నెంబర్ కి 9552300009 కి ఏ సర్టిఫికెట్ కావాలన్న ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఈ నెంబర్ ద్వారా వాట్సాప్ గవర్నన్స్ లో సులభంగా పొందవచ్చనీ,అలాగే సులభంగా సమస్యలను కూడా పరిష్కరించకోవచ్చనీ నరేంద్ర రెడ్డి తెలియజేశారు.ఇందులో భాగంగా ప్రతి సర్టిఫికెట్ పైన క్యూ ఆర్ కోడ్ అనేది ఒకటి వస్తుంది అని ఎక్కడ కూడా నకిలీ తయారు చేయడానికి ఆస్కారం లేకుండా రూపొందించారని ప్రభుత్వాన్ని కొనియాడారు.అలాగే రానున్న రోజుల్లో వాట్సాప్ గవర్నన్స్ రెండో విడత ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కి అనుసంధానం చేస్తూ చేస్తూ మరింత సులభంగా సేవలు అందజేయబోతున్నారని ఆయన తెలియజేశారు.

# ఆర్టీసీ-జీఎన్వీ జ్యూయలర్స్ డ్రా విజేతలకు బహుమతులు

**పలాస, జనవరి 31(వార్త):** ఆర్టీసీ ప్రయాణం అంటే సురక్షితమని పలాస ఆర్టిసి డిపో మేనేజర్ వై శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం ఏపీఎస్ఆర్టీసీ, జిఎన్వి వారి సౌజన్యముతో కాశీబుగ్గ బస్సు స్టాండ్ లో డి.ఎమ్ ఆర్.ఎస్ నాయుడు ఆధ్వర్యంలో డ్రా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీఎస్ఆర్టీసీ, జి ఎన్ వి సౌజన్యంతో ఆర్టీసీలో ప్రయాణించిన వారికి బహుమతులు అందజేశామని అన్నారు. సోంపేట మండలం, బింకిలి గ్రామానికి చెందిన పొందరి శ్రావణి 7893400747 బహుమతి మొదటి బహుమతి ఇచ్చినట్లు తెలిపారు. ద్వితీయ బహుమతి గ్రైండర్ కవిటి గ్రామానికి చెందిన సుధా సాహు 8279985237 తృతీయ బహుమతి కుక్కర్ ను శాసనం గ్రామానికి చెందిన మహంతి దీనబంధు 8466026955 బహుమతి అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో జి ఎన్ వి ఫ్లోర్ మేనేజర్ సింహాచలం, మేనేజర్ పవన్ కుమార్, ఆర్టీసీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




# చరిత్రలో మీకో పేజీ ఉండాలి : డీఈవో



**పలాస, జనవరి 31(వార్త):** చరిత్రలో మీకో పేజీ ఉండాలిని, మీరంతా కష్టపడి చదివినప్పుడే చరిత్రలో మీ పేజీ ఉంటుందని డిఈఓ తిరుమల చైతన్య అన్నారు. శుక్రవారం పలాస మండలం లోని బ్రాహ్మణతర్లా – జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖాదికారి డాక్టర్ సదాశివుని తిరుమల చైతన్య సందర్శించారు. ఈ సందర్భంగా పది, ఇంటర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. కొడితే సిక్స్ కొట్టాలి రా, గతంలో ఏనుగు కుంభస్థలాన్ని కొట్టాలి అనేవారు అంటే మన ఆశయాలు, ఆలోచనలు ఉన్నంతగా ఉన్నప్పుడే ఉన్నత శిఖరాలు చేరుకోగలమని, దానికి సరైన ప్రణాళిక, సమయ పాలన, క్రమశిక్షణ ఎంతో అవసమని, నువ్వు గెలిచినప్పుడు మాత్రమే ప్రపంచం నిన్ను గుర్తిస్తుందని, నీవెంట నడుస్తుందని, నువ్వు ఎలా ఉండాలో నువ్వే నిర్ణయించుకోవాలి దానికి తగ్గట్టు సాధన కూడా చెయ్యండి ఇష్టపడి చదవండి ఊరికే ఏది రాదని, ఫాస్ట్ ఫుడ్స్ కి దూరంగా ఉంటూ, పోషకాహారం తీసుకొని, సుమారు ఏడు గంటలు నిద్రపోతూ, ఒత్తిడి ని అధిగామిస్తూ ఉత్తమ ఫలితాలు సాధించి, పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని పాఠశాల ఆవరణలో ఉన్న మహానుభావులు లా చరిత్ర లో మీకో పేజీ ఉండాలని శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులు ఎస్వీ. రమణారావు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా నూతన ఆలయ ప్రతిష్ఠ

**సంతబొమ్మాళి, జనవరి 31(వార్త):** నౌపడలో భూలోకమ్మ తల్లి నూతన ఆలయ ప్రతిష్టా కార్యక్రమం మొదటిరోజు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వేద పండితులు మంత్ర ఉచ్చారణతో హెూమము కాల్చి పూజలు నిర్వహించారు. ఆలయాన్ని విద్యుత్ దీప అలంకరణతో సుందరంగా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త దల్లి రాజు దంపతులు తదితరులు పాల్గొన్నారు.

## బడి బయట పిల్లల గుర్తింపు



**ఇచ్ఛాపురం, జనవరి 31(వార్త):** మండలంలో ఈదుపురం, బిర్లంగి, మసాకపురం, లొద్ద పుట్టి, కొలిగాము సమీపంలోని బిక్స్ ఇండస్ట్రీ దగ్గర పనిచేస్తున్న కార్మికుల కుటుంబాలు బడి బయట పిల్లలను శుక్రవారం సమగ్ర శిక్ష సి ఆర్ టి లు సోమేస్, సూర్య, దేవరాజు, మోహన్ ,తులసిరావు సత్యనారాయణ, గణేష్ లు గుర్తించారు. బడి బయట పిల్లల సర్వేలో భాగంగా ఇటుకల బట్టి దగ్గర పనిచేస్తున్న పిల్లలను గుర్తించి వారిని పాఠశాల చేర్పించేందుకు సమగ్ర శిక్ష అధికారులకు తెలుపమన్నారు.

## అభివృద్ధి పనులు పరిశీలించిన ఎంఈవో



**వంగర, జనవరి 31(వార్త):** వంగర మండలంలోని మడ్డువలసలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులంలో జరిగే పనులను మండల విద్యాశాఖ అధికారి -2 వై .దుర్గారావు శుక్రవారం పరిశీలించారు. పాఠశాల యాజమాన్య కమిటీ ఆధ్వర్యంలో 2 కోట్లతో నిర్మిస్తున్న కబాడీ ,వాలీబాల్ కోర్టులను క్షుణ్ణంగా పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని సూచించారు. అనంతరం గురుకులంలో విద్యార్థులకు వండిన మధ్యాహ్న భోజనము రుచి చూసి ఎంఈఓ దుర్గారావు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం ప్రిన్సిపాల్ ఎస్ పద్మజ, ఎస్ఎంసి సభ్యులు ,ఉపాధ్యాయులు ఉన్నారు.

## యూనివర్సిటీ స్థాయికి ఎదగాలి

**పలాస, జనవరి 31(వార్త):** శ్రీ సత్యసాయి ఆశీస్సులతో శ్రీ సత్య సాయి విద్యా విహార్ యూనివర్సిటీ స్థాయికి ఎదగాలిని శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్జే రత్నాకర్ అన్నారు. శుక్రవారం శ్రీ సత్యసాయి విద్యా విహార్ నూతన భవన సముదాయము మొదటి అంతస్తును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రత్నాకర్ మాటలాడుతూ ఈ పాఠశాల మరింత అబి వృద్ధి చెందాలన్నారు.కార్యక్రమంలో శ్రీ సత్యసాయి స్టేట్ ట్రస్ట్ కన్వీనర్ హెచ్జె దొర, ఎస్జి చలం, శ్రీ సత్యసాయి సేవా సంస్థలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు రఘుపాత్రుని లక్ష్మణరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేంద్ర, జిల్లా అధ్యక్షులు సూర రామచంద్రరావు, ట్రస్ట్ చైర్మన్ మల్లా రామేశ్వరరావు, ప్రిన్సిపల్ ప్రీతీ చౌదరి, పెద్ద సంఖ్యలో సాయి భక్తులు తదితరులు పాల్గొన్నారు.



Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546